# నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి

### గంజాయి హాట్‌స్పాట్స్‌పై ప్రత్యేక నిఘా

### నెలవారి నేర సమీక్షలో ఎస్పీ రోహిత్



**టీ మీడియా, జూలై 14,భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, శాస్త్రీయ ఆధారాలతో పటిష్ఠమైన 2లో

Digital, tmedia.net.in

టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 200
సంచిక : 300
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

బుధవారం, జులై 15, 2026

# కాంట్రాక్టు ఫార్మింగ్ మాఫియా



## -10 ఏళ్లుగా 60 వేల ఎకరాల్లో,

## -ఏటా 1000కోట్ల అక్రమ దందా

**టీ మీడియా, జూలై 14,ఖమ్మం/సత్తుపల్లి:** ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాతగా పేరొందిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారాన్ని ఉపయోగించి రైతులకు మేలు చేసే పనులు చేస్తుండగా, మరోవైపు దళారులు మాత్రం "కాంట్రాక్టు ఫార్మింగ్" ముసుగులో రైతులను నిలువునా దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో "కాంట్రాక్టు ఫార్మింగ్" పేరుతో గత 10 ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా బట్టబయలైంది. చట్టబద్ధత లేకుండా, కంపెనీ ప్రతినిధులు కాకుండానే దళారులు ఏటా 100 కోట్లకు పైగా వ్యాపారం చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు.

**దందా తీరు -- షాకింగ్ వాస్తవాలు**

కంపెనీ ప్రతినిధులు కాదు, దళారులే సూత్రధారులుప్రతి ఏడాది కోట్ల రూపాయల కాంట్రాక్టు ఫార్మింగ్ చేస్తున్న వ్యక్తులకు విత్తన కంపెనీలతో అధికారిక సంబంధమే లేదు. సత్తుపల్లికి చెందిన 'రావు' అనే వ్యక్తి సామాన్య రైతు నుండి దళారీగా మారి నేడు ?100 కోట్ల ఆస్తులు కూడబెట్టాడు.మూడు నియోజకవర్గాల్లో నెట్‌వర్క్వైరా, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో ఇతను అనధికార వ్యక్తులను నియమించి చట్ట విరుద్ధ ఒప్పందాలు చేయిస్తున్నాడు. రైతులను బెదిరించి పంటను తక్కువ ధరకు లాక్కుంటున్నారు.కలర్ జిరాక్స్ అగ్రిమెంట్లురఘునాథపాలెం మండలంలో ఒక దళారీ ఏకంగా కలర్ జిరాక్స్ స్టాంపు పేపర్‌పై రైతులతో పత్రాలు రాయించాడు. అవి కూడా ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మెట్‌లో లేవు. ఒక్క అధికారిక ఒప్పందం కూడా లేదు.

**60 వేల ఎకరాల్లో మాఫియా**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 50 మంది దళారులు 60 వేల ఎకరాల్లో 10 ఏళ్లుగా ఈ చట్ట విరుద్ధ కాంట్రాక్టు ఫార్మింగ్ చేస్తున్నారు. రైతు ఆందోళన చేస్తే 2 రోజులు హడావిడి చేసి, ఆ తర్వాత "షరా మామూలే" అన్నట్లు యథావిధిగా దందా కొనసాగిస్తున్నారు.

**బంధువులే రక్షకులు**

ప్రధాన దళారీ బంధువుల్లో కొందరు "రైతు నేతలు"గా చలామణీ అవుతూ అతనికి రక్షణ కవచంగా నిలుస్తున్నారు. ఫిర్యాదులు బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు.

మూడు **నియోజకవర్గాల్లోరావు' నెట్‌వర్క్**

సత్తుపల్లి త్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో ఇతను అనధికార వ్యక్తులను నియమించి చట్ట విరుద్ధ ఒప్పందాలు చేయిస్తున్నాడు.

.కలర్ జిరాక్స్ అగ్రిమెంట్లు రఘునాథపాలెం మండలంలో ఒక దళారీ ఏకంగా కలర్ జిరాక్స్ స్టాంపు పేపర్‌పై రైతులతో పత్రాలు రాయించాడు. అవి కూడా ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మెట్‌లో లేవు. ఒక్క అధికారిక ఒప్పందం కూడా లేదు.. రైతు ఆందోళన చేస్తే 2 రోజులు హడావిడి చేసి, ఆ తర్వాత "షరా మామూలే" అన్నట్లు యథావిధిగా దందా కొనసాగిస్తున్నారు.

**అధికారుల అండదండలు?**

కొణిజర్ల లాంటి చోట ఒకే వ్యక్తి 5 ఏళ్లుగా ఏవోగా పనిచేయడం వ్యవసాయ శాఖ పరిస్థితికి అద్దం పడుతోంది. పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.బంధువులే రక్షకులుప్రధాన దళారీ బంధువుల్లో కొందరు "రైతు నేతలు"గా చలామణీ అవుతూ అతనికి రక్షణ కవచంగా నిలుస్తున్నారు. ఫిర్యాదులు బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు.

**రైతుకు అన్యాయం ఎలా? రైతుకు:**

క్వింటాలు మొక్కజొన్నకు 3,000 దళారీ అమ్మేది: విత్తన కంపెనీలకు 8,000 -- ?13,000 నికర లాభం: క్వింటాలుకు 5,000 -- ?10,000 దళారీ జేబులోకి అంటే 60 వేల ఎకరాల్లో ఏటా వందల కోట్ల రూపాయలు రైతుకు రావాల్సిన సొమ్ము దళారులు స్వాహా చేస్తున్నారు

**మొక్కజొన్న కాంట్రాక్టు ఫార్మింగ్**

మొక్కజొన్న పౌల్ట్రీ ఫీడ్, స్టార్చ్, ఎథనాల్, కార్న్ ఫ్లేక్స్ కంపెనీలకు ముడిసరుకు. అందుకే కార్గిల్, గోద్రెజ్ అగ్రోవేట్, సుగుణ, నూజివీడు, శాంతి ఫీడ్స్ లాంటి కంపెనీలు మొక్కజొన్నకు కాంట్రాక్టు ఫార్మింగ్ చేస్తూ యి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో ఇది కామన్.
.

**ఒక్క ఒప్పందం కూడా లేదు**

చట్ట ప్రకారం రైతులతో లిఖిత పూర్వక ఒప్పందాలు చేసుకోవాలి. కానీ ఇతను ఎక్కడా రైతులతో అధికారికంగా ఒప్పందాలు చేసుకున్న దాఖలాలు లేవు. అంతా మౌఖికంగానే, బెదిరింపులతోనే వ్యవహారం నడుస్తోంది.



అయినా క్వింటాలుకు ?5-10 వేల చొప్పున లాభం దళారీ ఖాతాలోకి వెళ్తోంది.

**కాంట్రాక్టులో ఉండే ముఖ్య నిబంధనలు**

అంశంసాధారణంగా ఎలా ఉంటుందివిత్తనంకంపెనీ హైబ్రిడ్ విత్తనం సప్లై చేస్తుంది. నూజివీడు900మ్ గోల్డ్, పయనీర్ 3396 లాంటి వంగడాలు. ధర ఒప్పందంలో సర్దుబాటు చేస్తారు.సాగు పద్ధతికంపెనీ అగ్రోనామిస్ట్ సలహా పాటించాలి. ఎరువులు, పురుగు మందులు, నీటి యాజమాన్యం మీద గైడ్లైన్ ఇస్తారు.పరిమాణం ఉ నాణ్యతఎకరానికి ఎన్ని క్వింటాళ్లు ఇవ్వాలి అనేది ఫిక్స్ చేస్తారు. తేమ 14% లోపు, విరిగిన గింజలు 2% లోపు, అఫ్లాటాక్సిన్ లిమిట్ లోపు ఉండాలి.ధరపంట కోసే సమయానికి ఎం ఎస్ పి కంటే 5-10% ఎక్కువ లేదా ఫార్ములా బేస్డ్ ప్రైస్. ఉదా: "ప్రతి క్వింటాల్‌కు ఎ పి ఎం సి రేట్ ం రూ. 100 బోనస్". ధర పంట వేసే ముందే రాతపూర్వకంగా ఉంటుంది.కొనుగోలు గ్యారంటీఒప్పంద నాణ్యత పాటిస్తే కంపెనీ మొత్తం పంట కొంటుంది. పంట పొలం దగ్గర లేదా దగ్గరి కలెక్షన్ సెంటర్‌లో తీసుకుంటారు.అడ్వాన్స్కొన్ని కంపెనీలు విత్తనం, ఎరువు రూపంలో 2లో

# భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను వేగవంతం

## విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**టీ మీడియా, జూలై 14,చంద్రుగొండ :**జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తిప్పనపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులు, మద్దుకూరు గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, అనంతరం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడలకు అవసరమైన ప్రోత్సాహం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ముందుగా తిప్పనపల్లి గ్రామంలో కొనసాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులను పరిశీలించారు. సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిప్పనపల్లి గ్రామ పరిధిలో మొత్తం 70 ఎకరాల భూమికి సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రతిరోజూ సుమారు 15 ఎకరాల మేర సర్వే చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన సర్వేను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి భూ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్ పామ్ తోటలు, ఇతర శాశ్వత ఆస్తుల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.అనంతరం



మద్దుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, డిజిటలైజేషన్, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 65 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని అధికారులు వివరించగా, మిగిలిన ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డిజిటలైజేషన్ చేపట్టాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న 2లో



# ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు,ఆయాలకు నియామక పత్రాల పంపిణీ

### ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

### చేతుల మీదుగా అందజేత

**టీ మీడియా,జూలై14,సింగరేణి(కారేపల్లి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టిన ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు,ఆయాల నియామక ప్రక్రియలో భాగంగా వైరా నియోజకవర్గానికి చెందిన ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం నియామక పత్రాలను అందజేశారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,చిన్నారులకు నాణ్యమైన విద్య,మెరుగైన సంరక్షణ అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ విభాగాన్ని బలోపేతం చేస్తోందన్నారు.కొత్తగా 2లో



## ఇసుక అక్రమ రవాణాపై స్పెషల్ టీం రైడ్

**-- తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం**

**టీ మీడియా, జూలై 14 ,రుద్రంపూర్:** సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన భూమి నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను ఎస్ అండ్ పి సి (సెక్యూరిటీ) సిబ్బంది, స్పెషల్ పార్టీ సంయుక్తంగా నిర్వహించిన దాడిలో మంగళవారం తెల్లవారుజామున పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ప్రాంతంలోని సింగరేణి స్థలం నుండి గత కొంతకాలంగా అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందన్న సమాచారంతో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గస్తీ నిర్వహిస్తున్న సిబ్బంది ఇసుక లోడ్ చేస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకుని ఏరియా ఎస్ అండ్ పి సి కార్యాలయానికి తరలించారు.ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ.. సింగరేణి భూముల నుండి అక్రమంగా ఇసుక తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం సంబంధిత శాఖలకు అప్పగిస్తామని తెలిపారు. ఇసుక కోసం భూముల్లో అక్రమంగా గోతులు తవ్వే వారి సమాచారాన్ని పోలీసులకు అందజేస్తామని, ఇలాంటి కార్యకలాపాలపై ఇకపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో స్పెషల్ పార్టీ జమేదార్ కే.యం విక్టర్, కప్పల శ్రీనివాస్, లెనిన్ బాబు, వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, షిఫ్ట్ ఇన్‌చార్జి కె.కుమార్ పాల్గొన్నారు.



## గురుకుల హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**పరిశుభ్రత,వసతులపై కమిషనర్ సమీక్ష**

**టీ మీడియా, జూలై 14 ,కల్లూరు:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/జూనియర్ కళాశాల హాస్టల్‌ను మున్సిపల్ కమిషనర్ జి.సాయి కృష్ణ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.డైనింగ్ హాల్,వంటశాల,క్రీడా ప్రాంగణం, డ్రైనేజీ వ్యవస్థ,హాస్టల్ పరిసరాలను పరిశీలించిన ఆయన,విద్యార్థినులకు పరిశుభ్రమైన,సురక్షితమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.విద్యార్థినులతో మాట్లాడి ఆహారం,తాగునీరు, వసతి,పారిశుధ్యంపై వివరాలు తెలుసుకున్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణ,వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.హాస్టల్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్, సిబ్బందిని అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ కనకదుర్గ,వైస్ ప్రిన్సిపల్ పద్మ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం పెంచేందుకే రోబోటిక్ విద్య

**తెలంగాణ గ్రామర్ స్కూల్లో ప్రారంభం**

**టీ మీడియా, జూలై 14 ,కల్లూరు:** కల్లూరు పట్టణంలోని తెలంగాణ గ్రామర్ స్కూల్లో మంగళవారం రోబోటిక్ విద్యా కార్యక్రమాన్ని స్కూల్ చైర్మన్ ఎస్కే జానీమియా మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ గ్రామర్ స్కూల్ చైర్మన్ ఎస్కె జానీమియా మాట్లాడుతూ రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం,సమస్యలను పరిష్కరించే నైపుణ్యం,సాంకేతిక పరిజ్ఞానం పెంపొందుతాయని పేర్కొన్నారు.భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయటంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఎస్.కె జానీమియా చెప్పారు.స్కూల్ వైస్ చైర్మన్ పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక ఆధారిత విద్యను అందించేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోబోటిక్స్ ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు వీక్షించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇస్మాయిల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# టి.జి. 20 రన్నర్స్‌ను ఘనంగా సన్మానించిన యస్.బి.ఐ.టి.



**టీ మీడియా, జూలై 14,ఖమ్మం :** తెలంగాణా లో యువ క్రికెటర్ల నైపుణ్యాల ప్రదర్శనకు గొప్ప వేదికగా నిలిచిన టి.జి.20 క్రీడలలో రన్నర్స్ గా నిలిచిన ఖమ్మం ఏసెస్ ను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల మంగళవారం ఘనంగా సన్మానించింది. కళాశాల విద్యార్థుల కేరింతల మధ్య ఛైర్మన్ గుండాల కృష్ణ, తెలంగాణా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నందిని విక్రమార్క మల్లు అతిథులుగా పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించి సత్కరించారు. తొలి సీజన్‌లోనే టోర్నీ ఆరంభం నుండే అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరుకున్నారని, రానున్న సీజన్‌లలో తప్పకుండా విజయం సాధించి ఖమ్మం కీర్తిను చాటుతారని గుండాల కృష్ణ ఆశాభావం వ్యక్తం చేసారు. జట్టులోని సభ్యులందరు తమ వంతు పాత్ర పోషించడంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమైనవని నందిని విక్రమార్క మల్లు అభిప్రాయపడ్డారు. కళాశాల వైస్ ఛైర్మన్ కే. శ్రీచైతన్య మాట్లాడుతూ కళలు, క్రీడలను ప్రోత్సహించడంలో ఖమ్మం జిల్లా ముందుంటుందని, దానికి నిదర్శనమే నేటి ఈ విజయం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జట్టు నిలవడంతో ఖమ్మం జిల్లా ప్రజల ఆదరాభిమానాలను జట్టు సభ్యులు పొందగలిగారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ జిల్లా జట్టు కెప్టెన్ ఛామా వజ్రేంద్ర మిలింద్, సహేంద్ర విక్రమాదిత్య మల్లులతో పాటు జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జట్టు హెడ్ కోచ్ అభిజీత్ ఛటర్జి, టీమ్ మెంటర్ హరిమోహన్, జట్టు ఫ్రాంచైజ్ ఓనర్ గోపన్న అచ్యుతరావుతో పాటు, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగ అధిపతులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి రైల్వే స్టేషన్‌లో డీఆర్‌ఎం పర్యటన

**ప్యాసింజర్ రైళ్లు పునరుద్ధరించాలని వినతి**

**టీ మీడియా,జూలై14,సింగరేణి(కారేపల్లి):** కరోనా కాలం నుంచి నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్లను తిరిగి పునరుద్ధరించి,కారేపల్లి ప్రజలకు మెరుగైన రైలు సౌకర్యాలు కల్పించాలని స్థానికులు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం)గోపాల్ కృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు.రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా భద్రాచలం రోడ్‌కు వెళ్లిన డీఆర్ఎం మంగళవారం తిరుగు ప్రయాణంలో కారేపల్లి రైల్వే స్టేషన్‌లో కొద్దిసేపు ఆగారు.ఈ సందర్భంగా డోర్నకల్--భద్రాచలం రోడ్ రైల్వే మార్గంలో చేపట్టనున్న రెండో రైల్వే లైన్ (డబ్లింగ్) పనులను ఆయన పరిశీలించారు.ఈ అవకాశాన్ని వినియోగించుకున్న స్థానికులు కారేపల్లి రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లను తిరిగి నడపాలని,ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని రైళ్లకు స్టాప్ కల్పించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.వినతిపై డీఆర్ఎం సానుకూలంగా స్పందించి,సంబంధిత అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో ముక్కా సీతారాములు,భీమవరపు శ్రీనివాసరావు,పగడాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.డీఆర్ఎం వెంట రైల్వే శాఖకు చెందిన వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.



## నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి

దర్యాప్తు నిర్వహించి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం సహించబోమని హెచ్చరిస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య, నాట్‌గ్రిడ్ వంటి సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగించి కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు.జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు గంజాయి హాట్‌స్పాట్స్‌ను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ర్యాపిడ్ డ్రగ్ టెస్ట్ కిట్లతో పరీక్షలు నిర్వహించి నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే అక్రమ మద్యం, జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర దాడులు నిర్వహించాలని సూచించారు.ప్రాపర్టీ కేసులను ప్రాధాన్యతగా తీసుకుని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలతో త్వరితగతిన ఛేదించి దొంగిలించిన సొత్తును బాధితులకు అప్పగించాలని సూచించారు. వాహన తనిఖీలు, రాత్రి పెట్రోలింగ్, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ రోడీషీటర్లు, హిస్టరీషీటర్లు, బెయిల్‌పై ఉన్న నేరస్థులు, జైలు నుంచి విడుదలైన వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, డయల్-100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర సహాయం అందించాలని ఆదేశించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఫార్మింగ్ మాఫియా

అడ్వాన్స్ ఇస్తాయి. పంట అమ్మినప్పుడు కట్చే సుకుంటాయి.2.చట్టబద్ధత , రిజిస్ట్రేషన్తెలంగాణ, ఏపీలో కాంట్రాక్టు ఫార్మింగ్ ఒప్పందాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రిజిస్టర్ చేయలి.

చట్టం **ఏం చెబుతోంది?**

**2018** "రైతు ఉత్పత్తి వాణిజ్య డ వాణిజ్య చట్టం" ప్రకారం: కాంట్రాక్టు ఫార్మింగ్‌కు రిజిస్టర్డ్ అగ్రిమెంట్ తప్పనిసరి. ధర ముందే నిర్ణయించి అగ్రిమెంట్‌లో పేర్కొనాలి. జిల్లా స్థాయి అధికారికి కాపీ ఇవ్వాలి.ఇక్కడ ఏ నిబంధన పాటించడం లేదు. పూర్తిగా చట్ట విరుద్ధం.ప్రభుత్వం వెంటనే స్పందించాలిసీబీసీఐడీ లేదా స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌తో విచారణ జరిపించాలి. 10 ఏళ్ల లావాదేవీలపై ఆడిట్ చేయించి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలి.

# కార్మికులకు పని భద్రత కల్పించాలి

**-నల్లు సుధాకర్ రెడ్డి**

**టిమీడియా ,జులై 14 ,కురవి:**అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం పని భద్రత కల్పించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు .హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం కొరివి మండల కేంద్రంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం పేదలను, కార్మికులను కొట్టి ఆదాని,అంబానీ లాంటి వ్యక్తుల ఆస్తులు లక్షల కోట్లలో పెరుగుతూ, దేశంలో మును పెన్నడూ లేనివిధంగా పేదరికం, నిరుద్యోగం, ఆకలి పేరుగుతూ, గుప్పెడు మంది చేతిలో అపార సంపద పోగు పడటం అత్యధికమంది దగ్గర అతి స్వల్ప సంపద ఉండటశీ ఈ ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలకు నిదర్శనం అని విమర్శించారు. అనేక ఏళ్లుగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్,పెన్షన్ విధానాన్ని అమలుపరిచి, ఇందిరమ్మ ఇళ్ల, ఇతర సంక్షేమ పథకాల మంజూరిలో ప్రాధాన్యత ఇచ్చి, వారు పని చేసే చోట నిత్యం అభద్రతాభావంతో కొట్టుమిట్టాడుతున్న కార్మికులకు పని భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి, పెరుగుతున్న ధరల కనుగుణంగా రేట్ల విషయంలో స్థిరమైన విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు



బొల్లం ఉప్పలయ్య, నాయకులు బుడమ వెంకన్న, తురక రమేష్, దూదికట్ల సారయ్య, కాట్యాల కృష్ణ,బొల్లం విజయ్, అప్పల వెంకన్న, టి రమేష్, సైదులు, వెంపటి వీరన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు



## ముద్రగడ పద్మనాభం

## మృతికి మాజీ ఎంపీ నామ సంతాపం

**టీ మీడియా,జూలై14,ఖమ్మం:**మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలు, కాపు సామాజిక వర్గ హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ముద్రగడ పద్మనాభం మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, భగవంతుడు వారికి ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి**

మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కాపుల న్యాయమైన హక్కుల సాధనకు ఆయన అకుంఠిత దీక్షతో పోరాడారని,ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ్యుడిగా, మంత్రిగా ప్రజలకు విశేష సేవలందించారని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.

ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేసిన ముద్రగడ తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు తీరని లోటు అన్నారు.స్వర్గీయ పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థిస్తూ,ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అనుచరులు,అభిమానులకు తీవ్ర సంతాపం తెలిపారు, ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.



## వాసిరెడ్డి వెంకటేశ్వర్లుకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**టీ మీడియా,జూలై14,ఖమ్మం:**ఏన్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్‌లో ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి మరియు చికిత్స గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలానే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడంతో పాటు, వెంకటేశ్వర్లు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని పార్టీ కార్యకలాపాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని నామ ఆకాంక్షించారు.

## ముస్లిం స్మశాన వాటిక ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్‌కు మసీదు కమిటీ వినతి

**టీ మీడియా,జూలై14,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలంలోని లింగంబంజర గ్రామంలో ఉన్న ముస్లిం స్మశాన వాటికను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని,స్మశాన వాటికను పరిరక్షించాలని స్థానిక మసీదు సదర్ కమిటీ సభ్యులు మంగళవారం మండల తహసీల్దార్ ఓరుగంటి



వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం,సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ముస్లిం స్మశాన వాటికలో లింగంబంజరకు చెందిన పురం అంజయ్య,రామరాజు అనే వ్యక్తులు జేసీబీతో గుంతలు తవ్వించడంతో పూర్వీకుల సమాధులు ధ్వంసమయ్యాయని ఆరోపించారు.ఈ ఘటనపై రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని పరిశీలించి,పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని తహసీల్దార్‌ను కోరారు.ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో మసీదు కమిటీ సభ్యులు షేక్ సైదులు,ఎస్.కె. మీరా,షేక్ రంజాన్,గౌస్, సలీం,సైదులు,అబూబకర్,ఖాజావలి,తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి దామోదర రాజనర్సింహకు

## ఎమ్మెల్యే కోరం వినతి

**టీ మీడియా, జూలై 14 ,ఇల్లందు:** ఇల్లందు నియోజకవర్గంలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి నూతన నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో 5 పడకల ఐసీయూ, సీటీ స్కానింగ్ కేంద్రం, నూతన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. టేకులపల్లి మండలంలోని చల్లసముద్రం, సుదిమళ్ల, బోడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) ఏర్పాటు చేయాలని కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రతిపాదనలను పరిశీలించి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.




## శాశ్వత బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

### డిపో ఎదుట పీడీఎస్‌యూ ధర్నా

**టీ మీడియా, జూలై 14 ,ఇల్లెందు:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రిక్వెస్ట్ స్టాప్‌కు బదులుగా శాశ్వత బస్ స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఇల్లందు ఆర్టీసీ డిపో ఎదుట పీడీఎస్‌యూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో ట్రాఫిక్ ఇన్‌చార్జి సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకుడు గంగాధర్ గణేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బస్సులు ఆగకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇల్లందు వైపు నుంచి వచ్చే విద్యార్థులను కరెంట్ ఆఫీస్ వద్ద, టేకులపల్లి వైపు నుంచి వచ్చే వారిని సుదిమళ్ల బస్ స్టాప్ వద్ద దింపుతున్నారని తెలిపారు. దీంతో విద్యార్థులు సుమారు 800 మీటర్ల నుంచి కిలోమీటరు వరకు నడిచి కళాశాలకు చేరుకోవాల్సి వస్తోందని, దాదాపు 45 నిమిషాల సమయం వృథా అవుతోందని పేర్కొన్నారు. దీని వల్ల విద్యార్థులు సమయానికి తరగతులకు హాజరు కాలేకపోతున్నారని, ముఖ్యంగా విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థి సంఘాలు పలుమార్లు వినతులు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. రిక్వెస్ట్ స్టాప్‌తో సరిపెట్టకుండా శాశ్వత బస్ స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సర్వర్ సమస్యతో రేషన్ దారుల ఇబ్బందులు

**టీ మీడియా, జూలై 14 ,బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండలంలో రేషన్ లబ్ధిదారులు సర్వర్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రేషన్ దుకాణాల్లో సర్వర్ పనిచేయక పోవడంతో బియ్యం పంపిణీలో జాప్యం



జరుగుతోంది. నిరుపేదలు, కూలీ పనులకు వెళ్లే వారు రేషన్ దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోజులో రెండు, మూడుసార్లు సర్వర్ పనిచేయక పోవడంతో ఖాళీ సంచులతో లబ్ధిదారులు వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. రేషన్ షాపుల్లో సాంకేతిక సమస్యల కారణంగా రేషన్ బియ్యం కోసం వచ్చిన వృద్ధులు, మహిళలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.ప్రతినెలా 15వ తేదీ వరకే రేషన్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా మండలంలోని కొన్ని దుకాణాల్లో ఈ సర్వర్ ప్రాబ్లం వల్ల రేషన్ బియ్యం అందకపోతే తమ పరిస్థితి ఏమిటని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పలు రేషన్ దుకాణాల్లో డీలర్లు సమయానుకూలంగా వ్యవహరించకపోవడం, సరిగ్గా దుకాణాలు తెరవకపోవడం వల్ల లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లి వెనుతిరుగుతున్న దాఖలాలూ లేకపోలేదు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా సర్వర్ సమస్యపై స్పందించి లబ్ధిదారులకు రేషన్‌ను గడువు ముగిసినా ఇప్పించాల్సిన అవసరం ఉందని లబ్ధిదారులు కోరుతున్నారు.




## అపరాల సాగు చేపట్టాలి'

### ఏఓ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి

**టీ మీడియా, జూలై 14 ,దమ్మపేట :** దమ్మపేట మండలంలోని దమ్మపేట రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం వర్షాకాలంలో వరి పంట సుమారు పది వేల ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. కానీ ఈ సంవత్సరం ఇప్పటి వరకు కూడా 1,000 ఎకరాల లోపు విస్తీర్ణంలో వరి నాటడం జరిగింది. దీనికి ప్రధాన కారణం ఎల్‌నినో ప్రభావం వల్ల సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదు కావడం చెరువుల్లో, కుంటల్లో నీళ్లు లేకపోవటం, అదేవిధంగా గ్రౌండ్ వాటర్ కూడా తగ్గిపోవడం వల్ల సాగు విస్తీర్ణం ప్రశ్నార్థకంగా మారింది. కావునా రైతులు ఎల్‌నినో ప్రభావం జూలై, ఆగస్టు నెలలో కూడా ఇదే విధంగా ఉంటుంది, కావునా రైతులు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు అయ్యే అపరాలు అదేవిధంగా చిరుధాన్యపు పంటలు సాగు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, అదేవిధంగా వ్యవసాయ అధికారి దమ్మపేట ఏఈఓ అనుబాబు, రైతులు పాల్గొన్నారు.



## హోమియో వైద్య శిబిరం

**టీ మీడియా, జూలై 14,?జూలూరుపాడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో మంగళవారం ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక, సామాజిక వేత్త మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచారి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ఆరోగ్య జీవన యాత్ర -- యోగా వాకింగ్ బృందం ఆధ్వర్యంలో స్థానిక సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ?ఈ వైద్య శిబిరానికి మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్ల నొప్పులు, అలర్జీ, జలుబు, దగ్గు, ఆస్తమా, మైగ్రేన్ తలనొప్పి, జీర్ణకోశ సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధులు, మహిళల ఆరోగ్య సమస్యలకు నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, తగిన మందులతో పాటు విలువైన ఆరోగ్య సలహాలను అందించారు.ఈ శిబిరంలో ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ రవికాంత్ రెడ్డి, రామారావు, జి.రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, రఘునాథరావు, శ్రీధర్, టి.ఎస్.మూర్తి, రామ్మోహన్ రావు, వీరమల్లు కోటేశ్వరరావు, ధనలక్ష్మి, ప్రమద, మహేశ్వరి పాల్గొని రోగులకు ఉచిత సేవలు అందించారు. కార్యక్రమ విజయవంతానికి ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు తిప్పర్తి శివ, వేల్పుల బోసు, ఇజ్జాడ మురళి, గుప్తా మురళి, పెండ్యాల నరేష్, సక్రు, సురేష్ సింగ్, బండ్ల వెంకట్, రిటైర్డ్ పీఈటీ సున్నం రామకృష్ణమాచారి తదితరులు పర్యవేక్షించారు.

## భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను వేగవంతం

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న సాంబార్ పలుచగా ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, యూనిఫాంల పంపిణీపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.